శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలి

మెట్‌పల్లి రూరల్ : జగ్గసాగర్‌లో ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, జనవరి 11: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకొని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడికి లోనవుతున్న వారికి వ్యాయామంతో కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముదాం నర్సింలు, పుల్ల జగన్ గౌడ్, డాకూరి వెంకటేశ్, రంగు మహేశ్, బద్ధం రాజేశ్, అంజయ్య, రమేశ్, రాజిరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

కోరుట్ల, జనవరి 11: విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద బోధనలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఇతరులను గౌరవిస్తూ అంకితభావం, పట్టుదలను అలవర్చుకోవాలన్నారు. భిన్న రంగాల్లో తమ ప్రతిభను కనబర్చి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సరస్వతీ శిశు మందిరాల్లో విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యనందించడం అభినందనీయమన్నారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరిస్మరణ్‌రెడ్డి, బొడ్ల శ్రీనివాస్, ప్రభందకారిణి, రవికిరణ్, గంగాధర్, శ్రీనివాస్, శివ ప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ : భోగి మంటలు వేస్తున్న వెలమ సంక్షేమ సంఘం సభ్యులు

మెట్‌పల్లి: వేడుకల్లో పాల్గొన్న జ్ఞానోదయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు

ముందస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల రూరల్, జనవరి 11: జగిత్యాలలో వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సుమారు 170 మంది మహిళలు పాల్గొని, అందమైన ముగ్గులు వేశారు. సీనియర్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, సలహా మండలి సభ్యులు పురుషోత్తంరావు, రాంచందర్ రావు, రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు దివాకర్ రావు, కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు రవీందర్ రావు, ప్రశాంత రావు, బల్మూరి సరళ, హరిప్రియ, సురేందర్ రావు, అనిల్ రావు, అజయ్ రావు, రాంప్రసాద్ రావు, ప్రవీణ్ రావు, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి/జగిత్యాల టౌన్, జనవరి 11: మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల, జగిత్యాల పట్టణంలోని ఎన్ ఎస్‌వీ జూనియర్ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్‌కే, ఎన్ఎస్‌వీ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, జ్ఞానోదయ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు సంతోష్, పల్లెర్ల నరేశ్, కొక్కుల రాజేందర్, మునీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై పోరాటం

జగిత్యాల, జనవరి 11: పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాలలో శనివారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు డైరీలు, క్యాలెండర్లను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. 116 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు విజయ్, గౌరి శెట్టి విశ్వనాథం, ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, అశోక్ రావు, కరుణ, రాజేశ్వర్, పబ్బా శివానందం, ప్రభాకర్ రావు, గంగాధర్, ఎండీ యాకూబ్, వీరారెడ్డి, వై వేణుగోపాల్ రావు, మురళీధర్, ఎండీ ఇక్బాల్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

కొడిమ్యాల, జనవరి 11: మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామంలో యువతకు మాజీ ఎంపీటీసీ బల్కం మల్లేశం శనివారం క్రికెట్ కిట్లు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను ప్రోత్సహించడానికి కిట్లు అందజేసినట్లు చెప్పారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యుత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

కోటేశ్వర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెగడపల్లి, జనవరి 11: పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి కోటేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అలాగే, సుద్దపల్లికి చెందిన ఆత్మకూరి లింగయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పెగడపల్లి విండో చైర్మన్ వోరుగంటి రమణారావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, వెంకన్న, నాయకులు రాజేశ్వర్ రావు, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతినాయక్, రాజశేఖర్‌గౌడ్, చంద్రమౌళి, లక్ష్మణ్, తిరుపతి, వీరేశం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఎల్లయ్య, గంగారెడ్డి, చిరంజీవి, వినోద్ తదితరులున్నారు.

అలిశెట్టి రచనలు.. అక్షర కర దీపికలు

పురస్కారాలు అందుకున్న రచయితలు

జగిత్యాల, జనవరి 11: జిల్లా కేంద్రంలోని శ్రీసుఖీభవ హాల్లో కళాశ్రీ సాహితీ వేదిక జిల్లా అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శనివారం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అలిశెట్టి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు బలగం సత్తన్న మాట్లాడుతూ, అలిశెట్టి రచనలు అక్షర దీపికలు అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ, జగిత్యాల కళలు, కళాకారులు, సాహితీ వేత్తలకు నిలయమని పేర్కొన్నారు. కాగా, ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర, గాయకుడు మురళీ మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్టర్ వాణి, మాదారపు వాణిశ్రీకి బలగం సత్తన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చేతుల మీదుగా అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందజేశారు. అనంతరం కవులు, కళాకారుల పాటలు, కవితా గానం అలరించింది. అలాగే, చిన్నారి సేజల్ సాన్వి భరతనాట్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ ఏవీఎన్ రాజు, సంధానకర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీ లక్ష్మి, ఉజగిరి జమున, డాక్టర్ అంకారపు సునీత, శ్రీరామోజు సంగీత, ఓదెల గంగాధర్, బోగ అశోక్, మాడిశెట్టి శ్రీనివాస్, కాసు మహేందర్ రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీనారాయణ, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న నాయకులు

మహిళా మహనీయుల జయంతి

మేడిపల్లి, జనవరి 11: భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రీబాయి పూలే, ఫాతిమా షేక్, జిజియా బాయి, రమా బాయి (మహిళా మహనీయుల) జయంతిని బామ్ సేఫ్, భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బామ్ సేఫ్ జిల్లా ఇన్‌చార్జి రెవెల్లి రవీందర్, మెట్‌పల్లి డివిజన్ ఇన్‌చార్జి నల్ల పురుషోత్తం, నాయకులు రఘువీర్, ఎర్రండి భూమయ్య, గుగ్గిల్ల రవిగౌడ్, పిట్టల నారాయణ, బద్ధం వినయ్, నల్ల గణేశ్, బోయిని గంగనర్సయ్య, బండపెల్లి గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కథలాపూర్, జనవరి 11: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని కళాధార పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకునేలా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్‌రెడ్డి, హెచ్ఎం కమలాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పోటీల నిర్వాహకులు

కొడిమ్యాల, జనవరి 11: మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో సర్పంచ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను నాయకుడు ఏలేటి నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టోర్నమెంట్ ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

మెట్‌పల్లి, జనవరి 11: సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పండుగ సెలవులకు స్వగ్రామాలకు, బంధువుల ఇండ్లకు, విహార యాత్రకు వెళ్లే వారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే విధిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే, వివరాలు నమోదు చేసుకుని వారి ఇండ్లపై పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. స్వీయ రక్షణ కోసం ఇంట్లో, వెలుపల సీసీ కెమెరా అమర్చుకోవడం మంచిదన్నారు. వాహనాలను ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

కొండగట్టు, ధర్మపురిలో లోకాయుక్త చైర్మన్ పూజలు

ధర్మపురి/మల్యాల, జనవరి 11: కొండగట్టు ఆంజనేయస్వామి, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం తెలంగాణ లోకాయుక్త చైర్మన్ జస్టిస్ సీవీ వెంకటరాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు చేరుకున్న జస్టిస్‌కు దేవస్థానం సిబ్బంది సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయాల అధికారులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 11: రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగచాటుగా మహిళలను అసభ్యకరంగా ఫొటోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియా, వివిధ షాపింగ్ మాల్స్‌కు వచ్చే మహిళలను దొంగచాటుగా ఫొటోలు తీసి ఫొటోలను Things.N.Leggins పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నాడు.ఓ మహిళ ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలో ఎస్సీ డీడీ సరెండర్

- హెచ్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవో సస్పెన్షన్

కరీంనగర్ కలెక్టరేట్, జనవరి 11: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఈ నెల 8న జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ముగ్గురు అధికారులపై వేటు పడింది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆ శాఖకు సరెండర్ చేయడంతోపాటు, సంబంధిత హెచ్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవోను కలెక్టర్ పమేలా సత్పతి సస్పెండ్ చేస్తూ, ఉత్తర్వులు విడుదల చేశారు. ముగ్గురు అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, నిబంధనలు ఉల్లంఘించడంతో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వసతిగృహంలో ఐదుగురు పిల్లలు అస్వస్థతకు గురికాగా, వారిని వెంటనే ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాల్సిన హాస్టల్ వార్డెన్ ప్రైవేట్ ఆర్ఎంపీతో చికిత్స చేయించడం, బాలికల హాస్టల్‌కు పురుష వైద్యుడిని అనుమతించడం, చికిత్స అందించినా కోలుకోకపోవడంతో 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించాల్సి ఉండగా, ప్రైవేట్ ఆటోలో తీసుకెళ్లడం నిబంధనలకు విరుద్ధమని గుర్తించి వసతి గృహ సంక్షేమాధికారి వీ రేవా, ఏఎస్‌డబ్ల్యూవో ఎం విజయపాల్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్టు వెల్లడించారు. జరిగిన ఘటనను జిల్లా ఉన్నతాధికారులకు వెంటనే తెలుపకుండా, నిర్లక్ష్యం వహించాడంటూ ఎస్సీ డీడీ ఎం నాగలైశ్వర్‌ను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు సరెండర్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆశాఖ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఆత్మహత్య

శంకరపట్నం, జనవరి 11: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన పేరాల శ్రీకాంత్‌రావు (41) దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9న రాత్రి శ్రీకాంత్‌రావు కొత్తగట్టు గుట్టపై పురుగుల మందు తాగానని, తన తండ్రి ప్రభాకర్‌రావుకు ఫోన్ ద్వారా తెలిపాడు. కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి వెళ్లి అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 10న రాత్రి మృతి చెందాడు. తన కుమారుడు పెళ్లి కావడం లేదనే మనస్తాపంతోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు ప్రభాకర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

వ్యవసాయబావిలో పడి రైతు మృతి

సారంగాపూర్, జనవరి 11: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన కస్తూరి బాపన్న(47) శనివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బాపన్న తెల్లవారు జామున తుంగూర్ గ్రామ శివారులోని తన పొలానికి కాలువ ద్వారా నీళ్లు వస్తున్నాయా లేదా అని చూడడానికి వెళ్లాడు. ఒడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయ బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో బావిలోనే మృతి చెందాడు. బాపన్న భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

పోలీసులమని బెదిరించి డబ్బులు వసూలు

రాంనగర్ జనవరి 11: వాహనదారులను పోలీసులమని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఇద్దరిని కొత్తపల్లి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి.. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన మహ్మద్ అజ్మత్ పాషా శుక్రవారం తన ఆటోలో నలుగురు పురోహితులను తీసుకుని వేములవాడ దర్శనానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు కొత్తపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని అసిఫ్‌నగర్ వద్ద ఇద్దరు వ్యక్తులు ఆటో ఆపారు. తాము పోలీసులమని.. వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించాలని అడిగారు. అజ్మత్ పాషా మొబైల్‌లోని పత్రాలను చూపించినప్పటికీ అవి సరిపోవని, భౌతికంగా వెంట కలిగి ఉండాలన్నారు. అవి లేనందున డబ్బులు చెల్లించాలని బెదిరించారు. అనుమానం వచ్చిన అజ్మత్ పాషా, వారి ఐడెంటిటీ కార్డులు అడగగా అక్కడి నుంచి పారిపోయారు. కాగా, తనకంటే ముందు ఆపిన వాహనదారుల వద్ద డబ్బులు వసూలు చేశారని అజ్మత్ పాషా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు. నిందితులు చెక్రాల రాజు, గొట్టె ముక్కల విజయ్‌ను కనిపెట్టి అదుపులోకి తీసుకున్నామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

వెల్గటూర్, జనవరి 11: కిషన్‌రావుపేట బస్టాప్ వద్ద శనివారం వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖనికి చెందిన దంపతులు ఉదయం తమ పిల్లలను గురుకుల వసతి గృహం నుంచి తీసుకురావడానికి ఆటోలో వస్తున్నారు. బస్టాప్ వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టడంతో డ్రైవర్‌తో పాటు దంపతులకు గాయాలయ్యాయి. 108 అంబులెన్సులో కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. అదే స్థలంలో సాయంత్రం పొద్దుపోయాక కిషన్‌రావుపేటకు చెందిన ఇద్దరు దంపతులు ద్విచక్ర వాహనంపై మూల మలుపు తిరుగుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొనడంతో మహిళ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఉమాసాగర్ తన వాహనంలో క్షతగాత్రులను దవాఖానకు తరలించి, దాతృత్వాన్ని చాటుకున్నారు.

సారంగాపూర్, జనవరి 11: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి–చర్లపల్లి గ్రామాల మధ్య శనివారం అటవీశాఖకు చెందిన జీపు కాలువలో బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న బీట్ అధికారులు శ్రీనివాస్, నవీన్, కిరణ్‌తో పాటు బేస్ క్యాంపు సిబ్బంది సంపత్, లక్ష్మణ్‌కు గాయాలయ్యాయి. అటవీశాఖ అధికారులు విధుల్లో భాగంగా పెట్రోలింగ్ చేసి తిరిగి వస్తుండగా కండ్లపల్లి, నాయకపుగూడెం, చర్లపల్లి గ్రామాల మధ్య ఒక పక్కన కూలిన ఎస్సారెస్పీ వంతెన దాటుతుండగా వాహనం కాలువలో పడిపోయింది. జీపులో ఉన్నవారికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జగిత్యాలలోని దవాఖానకు తరలించారు.

వడ్డే ఓబన్న జయంతి

వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

జగిత్యాల/ధర్మపురి, జనవరి 11: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లత, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, తిరుపతి, మహేశ్, యాదగిరి, శంకర్, రాజ్‌నర్సయ్య, రాజేందర్, ఎల్లేశ్, ఒడెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఒల్లెపు శంకర్‌రాజు, వడ్డెర సంఘ సభ్యులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెర సంఘం సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్ : బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్

జగిత్యాల రూరల్, జనవరి 11: జగిత్యాల రూరల్ మండలంజాబితాపూర్ గ్రామానికి చెందిన బత్తుల సాయి, భూతగడ్డ అరవింద్ శుక్రవారం తక్కళ్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబాలను శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత వేర్వేరుగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట శ్రీనివాస్, గంగారెడ్డి, హరీశ్, స్వామిరెడ్డి, జలంధర్ ఉన్నారు.

సారంగాపూర్, జనవరి 11: మండలంలోని పోచంపేటకు చెందిన మాజీ సర్పంచ్ దుబ్బయ్య సోదరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. అలాగే, పెంబట్లలో మాజీ సర్పంచ్ లింగన్న మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

పెగడపల్లి, జనవరి 11: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామానికి చెందిన పొరండ్ల అంజయ్య వారం క్రితం తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ రవికిరణ్ సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసి, సెల్ ఫోన్ కనుగొన్నారు. దొరికిన సెల్ ఫోన్‌ను శనివారం బాధితుడికి ఎస్ఐ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్య పాల్గొన్నారు.

కీచులాటపల్లిలో వైద్య శిబ